:: **"సుందరకాండ పఠనం"** - కార్యక్రమ ప్రారంభంలో - **05.07.2021** ::

: : రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు : : గానం :- శ్రీమతి వాణీ జయరామ్ : :

**01.** పల్లవి : దేవదేవు డెక్కెనదె దివ్యరథము ।
మావంటి వారికెల్ల మనోరథము ॥ ॥ దేవ ॥

**02.** చరణం : జగతి బాలులకై జలధులు వేరజేసి ।
పగటున తోలెనదె పైడి రథము ।
మిగులగ గోపగించి మెరయు రావణుమీద ।
తెగియెక్కి తోలెనదె దేవేంద్ర రథము ॥ ॥ దేవ ॥

**03.** చరణం : దిక్కులు సాధించి సీతాదేవితో అయోధ్య ।
పక్కన పరలిచె పుష్పక రథము ।
నిక్కి నరకాసురుపై నింగిమోవ నెక్కితోలె ।
వెక్కసపు రెక్కలతో విష్ణురథము ॥ ॥ దేవ ॥

**04.** చరణం : బలిమి రుక్మిణి దెచ్చి పరులగెలిచి యెక్కె ।
అలయేగు పెండ్లి కల్యాణ రథము ।
యెలమి శ్రీ వేంకటాద్రి నలమేలుమంగ గూడి ।
కలకాలమును యేగె ఘనమైన రథము ॥ ॥ దేవ ॥

- - -